## అందాల భార్యను నమ్మిన అతను నేర్చుకున్న గుణపాఠం!

# రసరాజు కథ

# బిందువులో సింధువు

మోహినికి, వీరేంద్రకూ మళ్ళీ ఆ సాయంత్రం .అదే విషయంపై గొడవ మొదలయింది.

"రేపైనా ఆ పని చేయండి..." మోహిని మామూలు స్థాయిలో అంది.

"ప్రతిదాన్నీ సీరియస్‌గా తీసుకోవద్దని చెప్పానా..." వీరేంద్ర కూడా అదే స్థాయిలో చెప్పాడు.

"అదంత చిన్న విషయం కాదండీ! ... అదింట్లో ఉంటే అంతమంచిది కాదని చెపుతుంటే వినిపించుకోరే..."

"తలా తోకాలేని ఈ చాదస్తాలను పట్టించుకోకు... కాస్త ప్రశాంతంగా ఉండు..." ఆమె బుగ్గల్ని చుంబిస్తూ అన్నాడు వీరేంద్ర అనునయంగా.

"అది కాదండీ! ..." మోహిని తిరిగి ఏదో అనబోయింది.

—"అదీ కాదు ఇదీ కాదు... అనవసరమైన ఆలోచనలతో వట్టినే మనసును పాడుచేసుకోకు..."

వీరేంద్రను ఎలా ఒప్పించాలో మోహినికి అర్థం కాలేదు.

తెల్లారితే ఆదివారం—

వీరేంద్ర ఇంటిపట్టునే ఉంటాడు కనుక — ఎలాగైనా ఒప్పించి తీరాలనుకొంది.

* * *

మోహిని నిద్రపోతోంది.

ఆ నిద్రలో ఆమె ముఖం — ముగ్ధమోహనంగా కనిపించిది వీరేంద్రకు.

ఆమెనులేపి — మరోసారి...

ఆ అనుభవాన్ని అతడు పొంది



గంటన్నరకూడా కాలేదు.

అయినా అతనిలో మళ్ళీ కోరిక...

మోహిని నిజంగా మోహినే!

ఎర్రటి ముఖం...

విశాలమైన కళ్ళు...

మగాడు కోరుకొనే మూపలో శరీరసౌష్ఠవం...

అందానికి అందం...

పాతికేళ్ళ పరువం...

ఇవన్నీ కలిసి ఆమెను "మోహిని'గా తీర్చిదిద్దాయేమో అనిపిస్తుంది.

ఆమె మాట — వీరేంద్రకు వేదం...

ఆమె నవ్వు — అతనికి స్వర్గం...

ఏదైనా ఆమె కోరుకోవటమే ఆలస్యం — ప్రాణాల్ని కూడా ఫణంగా పెట్టి ఆమె కోరికను తీర్చటమే అతని లక్ష్యం...

కాపురం పెట్టిన ఈ మూడు నెలలలోను — అరడజను చీరలవరకు ఆమె కొనుక్కున్నవే! మరో నాలుగు వివిధ సందర్భాలలో వీరేంద్ర మోజుపడి తెచ్చినవి కూడా ఉన్నాయి. మూడు కాసుల బంగారం వరకు వివిధ ఆభరణాల రూపంలో ఆమె శరీరంమీద ఉంది.

నాలుగు నెలల క్రితం వరకు నిజానికి మోహిని ఎవరో వీరేంద్రకు తెలీనే తెలీదు.

రాజమండ్రిలో పనిచేస్తున్నప్పుడు వీరేంద్ర ఆమెను మొదటిసారిగా చూశాడు.

నాలుగు నెలలు వెనక్కి వెళ్తే—

సాయంత్రం ఆరవుతుంది ఆరోజు.

వర్షం అప్పుడే మొదలయింది.

వీరేంద్ర గదిలో కూర్చుని — కిటికీలోంచి బయటకు చూస్తున్నాడు.

ఎవరో అమ్మాయి వీధిలోంచి పోతూ — వర్షం హఠాత్తుగా నేలకు ఊడిపడటంతో — వీరేంద్ర ఉన్న కిటికీ ప్రక్కగా వచ్చి ఆమె నిలబడింది.

ఆ నిలబడటం — అలా అరగంట...

వర్షం తగ్గుముఖం పట్టలేదు. సరికదా — మరింత తీవ్రమయింది.

వీరేంద్ర బయటకి వచ్చి చూశాడు.

వీధిలో జనసంచారం దాదాపు శూన్యంగానే ఉంది. ఎవరో నలుగురైదుగురు గొడుగుల సాయంతో తల తడవకుండా మాత్రం నడిచిపోతున్నారు.

అరుగుమీద చూస్తే — ఆ అమ్మాయి తప్ప మరెవరూ లేరు.

వీరేంద్రలో "మానవత" కదిలింది.

"లోనికి రమ్మంటే.."

వీరేంద్ర చాలాసార్లు ఆలోచించాడు.

పైగా అరుగుమీదకు కూడా జల్లు విసురుగానే కొడుతోంది.

చూస్తే ఆడపిల్ల...

వయసులో ఉంది...

తనా ఒక్కడు...

ఆపైన బ్రహ్మచారి...

ఏదో ఉద్యోగం వేసుకొందామని ఎక్కడ్నుంచో ఈ రాజమండ్రి వచ్చి అద్దెగదిలో బుద్ధిగా కాలక్షేపం చేస్తున్న పరిస్థితి...

తనకీ వాతావరణం అసలే కొత్త...

వీరేంద్ర మెల్లిగా దగ్గేడు.

అంతలో కరెంట్ ఫెయిలయింది.

ఇప్పుడా వీధి నిర్మానుష్యంగానే కాదు — చీకటికోణంగా తయారయింది.

కొవ్వొత్తి వెలిగించి అరుగుమీదకొచ్చాడు వీరేంద్ర.

ఆ అమ్మాయి అక్కడే నిలబడుంది.

"లోపలికి రండి..."

ఆ అమ్మాయి తటపటాయించింది కాస్సేపు.

"చీకట్లో ఈ వర్షంలో ఇక్కడే ఎందుకు? ... గదిలోకొచ్చి ఈ గడపదగ్గర

నిలబడండి.."

ఆ అమ్మాయి అలాగే వీరేంద్ర చెప్పినట్లే చేసింది — పెదవికి పని చెప్పకుండా.

అరగంట గడిచినా కరెంట్ ఇంకా రాలేదు.

అప్పటికి టైం ఏడు గంటలయింది.

"ఈ టీ తీసుకోండి ..."ఫ్లాస్కులోంచి టీ గ్లాసులో పోసి ఆమె ముందుపెట్టాడు.

"వద్దండీ..." ఆమె ముక్తసరిగా మూడేమూడు అక్షరాలు ముద్దుగా లెక్కపెట్టి మరీ మాట్లాడింది.

ఆ మూడక్షరాలతో వీరేంద్ర మనసు గింగిరాలు తిరిగింది.

వీరేంద్ర మళ్ళీ టీ ఆఫర్ చేశాడు.

ఆమె తప్పించుకోలేకపోయింది — అతని మొహమాటంనుంచి.

"అలా కూర్చోండి ఆ స్టూలుమీద..."

"....."

"ఫర్వాలేదు ... కూర్చోండి... ఇంటివాళ్ళు లేరు... ఉంటే అక్కడే కాస్సేపు తలదాచుకొనేవారు..."

ఆమె కూర్చోలేదు.

"మీ ఇల్లెక్కడ ఈ ఊళ్ళో? ..." మళ్ళీ వీరేంద్ర అడిగాడు.

"ఈ ఊరు కాదండి..."

వీరేంద్ర అదిరిపడ్డాడు.

"ఈ రాత్రంతా వర్షం ఇలాగేయేడిపిస్తే ... ఆమె ...మరి నేను... ఎలా? ... ఏమిటి? ..." అతని మనస్సు అటూ యిటూ పరుగెత్తింది.

మరికొన్ని ప్రశ్నలడిగాడు వీరేంద్ర.

ఆమె సమాధానాలు చెప్పింది.

అలాగే ఆమెకూడా వీరేంద్రనుండి కొన్ని వివరాలు సేకరించింది. మాటలు కలిసాయి...

కాలం కరిగిపోతోంది.

అలా రెండు గంటలు అవలీలగా అలవోకగా దొర్లిపోయాయి.

వర్షం తగ్గుముఖం పట్టింది. లైట్లు కూడా వెలిగాయి...

"వస్తానండీ... " ఆమె చిరునవ్వుతో అంది.

ఆమెతోపాటు అతనుకూడా గడపదాటి ఆమెకు సాదరంగా వీడ్కోలు చెప్పాడు.

ఆ రాత్రంతా వీరేంద్రకు

## పోటీ



సేల్స్‌మన్ ఉద్యోగానికి ఇంటర్వ్యూ కోసం వెళ్ళాడు విశ్వనాథం

'ఇంతకుముందు ఏం చేసేవాడివి" అడిగాడు ఇంటర్ వ్యూ అధికారి.

"ఎండాకాలంలో స్వెట్టర్స్ అమ్మే వాడివి" చెప్పాడు విశ్వనాథం

"అదేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు అధికారి.

"అప్పుడయితే పోటీ వుండదుగా" చెప్పాడు విశ్వనాథం

—కె.వెంకటరామ అక్కయ్య
(కంటిపాడు)

ని(దపట్టలేదు.

ఆమె "మోహిని" కావటమే అందుకు కారణం. ఆమె అతని కళ్ళల్లో కదులుతూనే ఉంది.

వెళ్తూ వెళ్తూ ఆమె ఓ మాట అంది.

అది అతన్ని ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరిలో ముంచేసింది.

"వీలైతే రేపు సాయం(తం మునిసిపల్ పార్కులో కలుసుకొందాం..." అదే ఆమె అన్నమాట—

ఆ మాట ఆమె అనకుండా వెళ్ళిపోయుంటే వీరేం(ద మనస్థితి మరోలా ఉండేది. ఇప్పుడలా కాదే మరి! ...

ఆ నిమిషంలో ఆమె అన్నమాటకు — వీరేం(ద ఔననికాని, కాదనికాని ఏవీ బదులు చెప్పలేదు.

కాని — ఆమె కనుమరుగయ్యేక — అతని మనస్సంతా ఆ—

"సాయం(తం" కోసమే ఎదురు చూడసాగింది.

ఆ సాయం(తం—

పార్కులో ఇద్దరూ కలుసుకొన్నారు.

పరిచయం పెరిగింది...

రెండురోజులు గడిచాయి...

(పేమ విరిసి విప్పారింది...

పదిరోజులు దొర్లిపోయాయి...

ఇద్దరూ ఒకటయ్యారు...

ఆ మరుక్షణమే అన్నాడు వీరేం(ద — "మనమిద్దరం కలకాలం ఇలాగే దంపతులుగా ఉండిపోవాలి" అని.

పదిహేను రోజులు కరిగిపోయాయి...

వీరేం(ద తణుకు (టాన్స్ఫరయ్యాడు.

మోహినితో తణుకులో కొత్తకాపురం (పారంభించి మూడు నెలలయింది.

* * *

ఆదివారం—

ఆఫీసుకు శలవు కావటంతో వీరేం(ద ఇంటిదగ్గరే ఉన్నాడు.

మోహిని ఆ మధ్యాహ్నం మళ్ళీ ఆ విషయాన్ని లేవనెత్తింది.

"పొద్దున్నే లేచి దాని ముఖం చూడకూడదండీ... పైగా అదింట్లో ఉంటే రోగాలు కూడా దాపురిస్తాయి. చెపితే వి ...ముకోరే..." మోహినీ పట్టు వీడలేదు.

ఇంకా దాని... ...గే అరిష్టాలు ఏకరువు పెట్టింది.

వీరేం(ద మెత్తపడ్డాడు.

సమస్యకు పరిష్కారం దొరకలేదు.

ఆమెపట్టు చూస్తుంటే విడిచిపెట్టేలా లేదు.

చిన్న విషయంపై — ఇంట్లో చిచ్చురేగేలా ఉంది పరిస్థితి...

మాటా మాటా అనుకొనే ధోరణి కనపడుతోంది (కమంగా...

"ఏవండీ!.... నా మాట వింటారా వినరా?..." మోహిని కొంచెం తీ(వంగానే అంది.

వీరేం(ద అలాగే అన్నాడు — చివరికి.

మోహిని ఆ మాట విన్నాక — వం టింట్లోకి వెళ్ళింది — స్టౌమీద టీ పెడదామని.

వీరేం(ద కుర్చీలోంచి లేచాడు.

అటూ యిటూ చూశాడు.

గదిలో ఓ మూలగా —పుస్తకాల బీరువాదగ్గర — అతను వెతుకుతున్న ప్రాణి కనిపించింది.

దాన్ని ఓ గోనె సంచిలో పడేసి —ఆ సంచితో — లూనాపై దూరంగా ఉన్న బ్యాంకుకాలనీవైపు వెళ్ళాడు.

* * *

ఆరాత్రి—

వీరంద్రకు ఎంత ప్రయత్నించినా నిద్ర రాలేదు.

మోహిని అప్పటికే నిశ్చింతగా నిద్రపోయింది.

అతని మనస్సు ఆర్ద్రంగా ఉంది.

మానవతకు దూరంగా నిలిచానే అన్న ఆవేదన — అతని సున్నితమైన హృదయాన్ని పదేపదే గాయపరుస్తోంది.

పాపం! ఆ పిల్లిపిల్ల ఎక్కడ తలదాచుకొందోయేమో...

అసలే అది బ్యాంక్ కాలనీ...

ఊరకుక్కలూ, పెంపుడు కుక్కలూ అక్కడ అనేకం...

అందులోనూ అది మరీ చిన్న పిల్ల...

వయస్సు నెలరోజులుంటుందేమో...

బొద్దుగా .. .ముద్దుగా...

అక్కడక్కడ మచ్చలు ... నల్లగా... తెల్లగా...

దానికో పేరుకూడా పెట్టాడు వీరంద్ర "బిందు" అని.

వారం రోజుల క్రితం—

ఒక ఉదయం...

వీరేంద్ర ఇంట్లో అది మొదటిసారిగా ప్రవేశించింది భయంభయంగా...

అప్పట్నుంచి వీరేంద్రకు అది ఇంట్లో మనిషిగా అలవాటయిపోయింది.

దానికోసం ప్రత్యేకంగా పాల ఖాతా కూడా తెరిచాడు..

ఉదయం ఎనిమిది అయ్యేటప్పటికల్లా బిందు —వీరేంద్ర కాళ్ళను రాసుకొంటూ పాలకోసం అదే పనిగా చుట్టూ తిరిగేది.

అలా తిరిగినప్పుడల్లా వీరేంద్రకో వింత అనుభూతి కలిగేది.

వీరేంద్ర ఆఫీసునుంచి ఇంటికొచ్చేటప్పటికి — బిందుకూడా ఎక్కడెక్కడో తిరిగి ఇల్లు చేరుకొనేది.

## నాజూకు వైద్యం



బ్రిటన్‌లోని డూండీలో ఉన్న నైన్ వెల్స్ ఆసుపత్రిలో ఈ మధ్యన లావుగా ఉన్నవారికి వైద్యం చేసి వారిలోని కొవ్వుని కరిగించి నాజూకుగా తయారయ్యేలా చేస్తున్నారట! ఈ వైద్యానికి 18 వారాల సమయం పడ్తుంది. మొదటి విడతగా 40 సంవత్సరాల వయసు ఉన్న 16 మంది స్త్రీల మీద ఈ వైద్యం జరిపారు. వారిలో చాలా మంది 30 నుంచి 34 పౌండ్ల దాకా బరువును కోల్పోయారట! రెండు వారాల వైద్యం తర్వాత మంచి ఫలితం కన్పించటం మొదలయ్యే ఈ వైద్యంలో పెద్దగా ఎలాటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవంటున్నారు డాక్టర్లు! శుభం.

జూపిటర్.

తన అడుగుల్లోనే అడుగులేస్తూ — ఒకోసారి కాళ్ళకు అడ్డుపడుతుండేది.

రెండురోజుల క్రితం సంఘటన —

వీరేంద్ర — మోహిని — సరదాగా మాట్లాడుకొంటున్నారు.

చిన్న పాముపిల్ల గడపదాటి గదిలోకి ప్రవేశించింది.

బిందు — దాన్ని పసికట్టింది.

మొత్తంమీద దాన్ని చంపేవరకు బిందు నిద్రపోలేదు.

దానితో వీరేంద్రకు బిందు అంటే మరింత అభిమానం ఏర్పడింది.

బిందువచ్చాక ఇంట్లో ఎలుకల బాధకూడా పూర్తిగా తగ్గిపోయింది.

పుస్తకాలన్నీ భద్రంగా పెట్టినచోట పెట్టినట్లుంటున్నాయి.

ఇలా బిందుతో పెనవేసుకొన్న స్మృతులన్నీ ఒక్కసారి అతని కళ్ళముందు మెదిలాయి.

ఏం చేస్తాడు తను?...

మోహిని మొండిపట్టు భరించరానిదయిపోయింది.

ఆమెలో అసంతృప్తి కనిపిస్తే అతను ఎంతమాత్రం సహించలేడు.

పిల్లిపిల్ల గురించి ఇంట్లో దుమారం రేగే పరిస్థితిలో అతను పూర్తిగా నిస్సహాయుడైపోయాడు. అందుకే మనసులో దానిపట్ల తగని అభిమానం ఉన్నా — మోహినికి నచ్చచెప్పేటంత ధైర్యంలేక దూరంగా బిందునువిడిచిపెట్టేసి వచ్చాడు.

... ఆలోచనలతో తల బరువెక్కిపోయింది వీరేంద్రకు.

వీధి గదిలోకొచ్చి కిటికీ తలుపు తెరిచాడు.

వర్షం ఇంకా కుండపోతగా కురుస్తూనే ఉంది.

బ్యాంక్ కాలనీ అంతా పల్లపు ప్రదేశం..

ఏ మాత్రం వర్షం కురిసినా — అక్కడంతా నీరే...

ఈ వర్షంలో — అదెక్కడ చిక్కుకొందో యేమో...

ఎవరైనా దాని చిన్న పొట్టకు ఇన్ని పాలు పోశారో లేదో... ఏ కుక్కలైనా...

రకరకాల ఆలోచనలు అతన్ని చుట్టు ముట్టాయి.

అతనిలో మానవత్వం — కరుణ — ఆ నిమిషంలో నిలబెట్టి ప్రశ్నించాయి.

పదకొండు గంటలయింది రాత్రి...

బలవంతంగా నిద్రపోతేగాని బాధ తగ్గదేమో అనిపించింది.

మోహిని పక్కనే తనూ పడుకొన్నాడు.

ఆరాత్రి అతనికి అన్నీకలవరింతలే! ...

* * *

తెల్లవారటానికి — ఇంకా గంట సమయం ఉంది.

"మ్యావ్... మ్యావ్..."

ఉలిక్కిపడి చూశాడు వీరేంద్ర.

భ్రమా! ...

కాదు—

దగ్గరిగా మూసిన వీధి తలుపు సందుల్లోంచి మూతి ముందుకుపెట్టి

"మ్యావ్ ...మ్యావ్ ..." అంటూ

అరుస్తోంది బిందు.

అతనికా పిలుపు ''మ్యావ్... మ్యావ్..'' అన్నట్లుగా వినపడలేదు.

''నేను రావచ్చా...'' అన్న భావంలో ''మై ఆవూ... మై ఆవూ...'' అన్నట్లుగా ఉంది.

వీరేంద్ర ఎగిరి గంతేశాడు.

మోహిని విసుక్కున్నా సరే — ఈ శుభవార్త ఆమె చెవిలో వేద్దామని లోపలికెళ్ళాడు.

ఆశ్చర్యం!...

పక్కమీద మోహిని లేదు...

బాత్‌రూంలో చూశాడు...

అక్కడా లేదు...

ఇంటిచుట్టూ తిరిగాడు...

ఊహూ...

మోహిని కనిపించలేదు.

అనుమానం ఆవరించింది.

అవీ ఇవీ వెతికాడు.

ఆమెతో పాటే — ఆ ఇంట్లో విలువైన వస్తువులు కూడా మాయమయ్యాయి. నమ్ముకొన్న మనిషితో అనుబంధం — ఇలా నాటకంగా ముగుస్తుందని అతను కలలో కూడా ఊహించలేదు.

ఆదరణకు నోచుకోని నోరులేని ప్రాణి —విసిరికొట్టినా — వెతుక్కుంటూ తనకోసం ఆత్మీయంగా ఇలా తిరిగి వస్తుందని కూడా అతను ఊహించలేదు.

బిందూని దగ్గరగా తీసుకొన్నాడు...

గోముగా దానివీపు నిమిరాడు...

''బిందు''వులో సింధువు కనిపించింది అతనికి.

*

